www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
27-3- 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08

## సీఎంని కలిసిన మున్నూరు కాపు సంఘ నాయకులు



➤ మిగతా 2వ పేజిలో..

# షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను.. ప్రారంభించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

*యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.*




**ఖమ్మం, మార్చి 26, (నినాదం న్యూస్):** నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గొనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతల ననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపోందించుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు. యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి

➤ మిగతా 2వ పేజిలో..

## వ్యాపారులు ఎంపీలు, ఎమ్మెల్యేలవుతున్నరు

### - తమ్మినేని వీరభద్రం



**భువనగిరి:**వ్యాపారులు ఎంపీలు, ఎమ్మెల్యేలవుతున్నారని.. దీన్ని సీపీఎం ఖండిస్తుందని ఆ పార్టీ నేత తమ్మినేని వీరభద్రం అన్నారు. భువనగిరి పట్టణంలో సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ గతంలో చేసిన వాగ్దాలను అమలు చేయడం లేదన్నారు. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆరోపిం చారు. బీజేపీ 8వేలకోట్లు, కాంగ్రెస్‌కు 2వేల కోట్లు విరాళాలు వచ్చాయ న్నారు ఎలక్టోరల్ బాండ్లను సీపీఎం వ్యతిరేకిం చిందన్నారు. కోర్టు కేసుల్లో ఇంప్లీడ్ అయ్యామన్నారు. పార్టీ మార్పు అనేది సాధారణమైందని.. అధికారంలో నుంచి పార్టీ ప్రతిపక్షంలోకి వెళ్తే.. నాయకులు పార్టీలను వీడుతున్నా రన్నారు. అధికారం లేకపోతే పార్టీ ఖాళీ అవుతుందన్నారు.

2వ పేజిలో..

## అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 26 (నినాదం న్యూస్):** అహర్నిశలు పేదల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన కొక్కిరాల ప్రేం సాగర్ రావు సేవలే నియో జకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణమయ్యాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ లు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు గత20 సంవత్సరాలుగా చేసిన వైఫల్యాలు శూన్యమని అదేవిధంగా ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు చేసిన సేవలతోనె ఆయనను ప్రజలు పూర్తిస్థాయి మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు.గత 20 సంవత్సరాలుగా దివాకర్ రావు ఎమ్మెల్యే పదవి చేపట్టి ప్రజలకు చేసిన సేవలు శూన్యమేనని వారు విమర్శించారు. స్వార్థం తప్ప ప్రజాపాలనపై మాజీ ఎమ్మెల్యే కు పట్టింపు ఉండేది కాదని,అదేవిధంగా పేద ప్రజలపై ఎప్పుడు ప్రేమ లేదని, వారిని కనీసం సమస్యలు ఉన్నాయా అని అడిగిన పాపనా పోలేదని వారు ఆయనపై ధ్వజమెత్తారు.మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించడం వల్లనే ఆయనను ప్రజలు చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

## రోడ్డు ప్రమాదంలో తల్లీకొడుకు మృతి



**మునగాల, మార్చి26 (నినాదం న్యూస్):** ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి బైక్ ఢీ కొట్టిన ప్రమాదంలో తల్లీ, కొడుకు మృతిచెందారు. ఈ విషాదకర సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెర్వు మండ లం కందిబండ గ్రామానికి చెందిన తమ్మారపు వెంకటనర్సయ్య (24), తల్లి రాంబాయమ్మ(45)తో కలిసి సూర్యాపేటలో శుభకార్యానికి బైక్‌పై వెళ్లాడు. తిరిగి వస్తుండగా మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన వెంకటనర్సయ్య, రాంబాయమ్మ అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీఐ రామకృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృత దేహాలను పోస్టుమార్టం కోసం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా, వెంకటనర్సయ్య భార్య ఏడు నెలల గర్భవతి అని తెలిసింది.

# షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరిసాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగు నీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగు నీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని రోజు పర్యవేక్షించాలని, ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మేర ప్యాడి క్లీనర్లు వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ఇతర సామాగ్రి సన్నద్ధం చేస్తున్నామని, వేసవి దృష్ట్యా అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షిస్తా మని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచి ప్రతి రోజూ నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు భారత ఆహార సంస్థకు రా రైస్ డెలివరీ సరఫరా చేస్తామని అన్నారు.

త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బోర్ వెల్ రిపేర్లు, ఫ్లషింగ్ చేపట్టినట్లు తెలిపారు. హ్యాండ్ పంప్ లు పూర్తి స్థాయిలో పనిచేయునట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త గా 302 బోర్లు మంజూరు చేశామన్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి ఖమ్మం పట్టణానికి నీటి సరఫరా ఉన్నట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, డిఎమ్ సివిల్ సప్లయిస్ శ్రీలత, ఎస్ఇ ఆర్ఎం రంగ ప్రసాద్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులు ఎంపీలు, ఎమ్మెల్యేలవుతున్నరు

భువనగిరి సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. తనను అభ్యర్థిగా ఎంపిక చేసిన నేతలకు జహంగీర్ ధన్యవాదాలు తె లిపారు. సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్నానని.. చేసిన పోరాటాలు వృథా కాలేద న్నారు. ఆర్థికంగా కొంత పార్టీ వెనుకబడిందని.. ప్రజలు అందరు కలిసి విరాళాలు వేసుకొని సర్పంచ్‌గా గెలిపించారన్నారు. ప్రశ్నించే వారిని గెలిపించాలని సీపీఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. జూలకంటి రంగా రావు ధన బలానికి, నిజాయితీగా పని చేస్తున్న ఎన్నికలుగా భువనగిరి ఎంపీ ఎన్నికలుగా చూడాలన్నారు. పార్టీల ఫిరాయించే వారికి బుద్ధి చెప్పాలన్నారు. చెరువుల్లో నీటి చుక్క లేదని.. సాగు, తాగు నీటికి ప్రస్తుతం ఇబ్బందిగా ఉందన్నారు. రైతుబంధు రాలేదని.. రైతులను ఆదుకోవాలన్నారు. కూలీల వలసలను ఆపాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే



ప్రజలకు ప్రేమ పాత్రుడైన తమ ఎమ్మెల్యేను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. పేద ప్రజలు ఎప్పుడు అభివృద్ధి చేసే నాయకుల వైపే మొగ్గు చూపుతారని అన్నారు. అంతేకాని స్వార్థంతో తమ స్వలాభం కోసం పదవులు ఆశించే వారిని ఇంటికి పంపుతారని గుర్తు చేశారు.ఎమ్మెల్యేగా గెలిచిన100రోజుల్లోనే నియోజవర్గానికి 200కోట్లకు పైగా ప్రభుత్వ నిధులు తీసుకువచ్చిన ఘనత తమ ఎమ్మెల్యే కె దక్కుతుందని అన్నారు.కార్మిక,కర్షక,శ్రామిక వర్గాల కోసం తమ ఎమ్మెల్యే నిత్యము అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు.తమ ఎమ్మెల్యే సారథ్యంలోనే పూర్తి స్థాయిలో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏండ్ల రాజకీయ జీవితంలో నిజాయితీగా ఉన్నా

**మీడియా వాస్తవాలు తెలుసుకుని రాయాలి - తనపై కేసులు పెట్టాలని అనేకమంది ప్రయత్నాలు**

**- విజయ్ ఎవరో నాకు పరిచయం లేదు - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




హైదరాబాద్ : మీడియా వాస్తవాలు తెలుసుకుని రాయాలన్నారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో నిజాయితీగా ఉన్నాయని అన్నారు. తనపై కేసులు పెట్టాలని అనేకమంది ప్రయత్నాలు చేశారని తెలిపారు.మంగళవారం) హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శరణ్ చౌదరి అనే వ్యక్తి తనపై ఆరోపణలు చేసినట్లు మీడియాలో చూశానని, తన విచారణలో అతడు బీజేపీలో ఉన్నట్లు తెలిసిందన్నారు. భూముల దందాలు, మోసాలు చేస్తున్నాడని అతడిని బీజేపీ తొలగించిందని చెప్పారు. ఎన్నారైలను కూడా కోట్ల రూపాయలు మోసం చేసినట్లు తెలిసిందన్నారు. అతని తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. విజయవాడకు చెందిన విజయ్ అనే ఎన్నారై దగ్గర శరణ్ చౌదరి రూ.5 కోట్లు తీసుకున్నాడని చెప్పారు. విజయ్ ఎవరో తనకు పరిచయం లేదని తెలిపారు ఎర్రబెల్లి. ఎన్నారైలు విజయ్‌ని తన దగ్గరికి తీసుకొచ్చారని, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించాని తెలిపారు. శరణ్ చౌదరిపై అనేక చీటింగ్ కేసులు ఉన్నాయని, అతనితోపాటు ఆయన భార్య పాస్ పోర్ట్ కూడా పోలీసులు సీజ్ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఐ విజయ్ పంపించిన వీడియోను మీడియాకు చూపించారు. తనకు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని విజయ్ అన్నారు. రూ.20 కోట్లు పెట్టుబడి పెట్టాలని శరణ్ చౌదరి కోరాడని, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి తమను మోసం చేశాడని చెప్పారు. మా ఫ్రెండ్స్ పై పార్టీ మారమని ఒత్తిడి తెస్తున్నారని..ఎంత ఒత్తిడి తెచ్చిన నేను పార్టీ మారేది లేదని తేల్చిచెప్పారు. రాజశేఖర్ రెడ్డి హయంలో పార్టీ మారమని ఎంతో ఒత్తిడీ, కేసులు పెట్టారు. కావాలని వర్ధన్నపేట నియోజకవర్గాని ఎస్సీ రిజర్వ్డ్ చేశారు అయినా నేను పార్టీ మారలేదని తెలిపారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఓటు నోటుకు కేసు %% నాకు ఎటువంటి సంబంధం లేదు. వార్త డైవర్ట్ అవుతోందన్నా ఆయన%% ఓటుకు నోటు కేసు పై స్పదించనన్నారు.

### ప్రాణం ఉన్నంత వరకు

## కేసీఆర్ వెన్నంటే ఉంటా

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తాను పార్టీ మారడం లేదని, ఆ వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాను. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్‌తోనే ఉంటానని కౌశిక్ రెడ్డి తేల్చిచెప్పారు. దీనికి సంబంధించి ఎక్స్ వేదికగా కౌశిక్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు.తెలంగాణ ప్రజలకు, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నమస్కారం.. ఇవాళ( మంగళవారం) పొద్దున్నే లేవగానే.. సోషల్ మీడియాలో ఒక వార్త చూశాను. నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఒక వార్త వచ్చింది. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తున్నాను.. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్‌తో, వారి కుటుంబంతో ఉంటాను. పార్టీ మారుతున్నట్లు ఇలాంటి చిల్లర వార్తలు దయచేసి రాయొద్దని జర్నలిస్టులను కూడా కోరుతున్నాను. ఈ వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్టులందరిపై లీగల్ చర్యలు తీసుకుంటాను. త్వరలోనే లీగల్ నోటీసులు పంపిస్తాను. పరువు నష్టం దావా కూడా వేస్తాను. ఇలాంటి చిల్లర వార్తలను నియోజకవర్గ ప్రజలు ఎవరూ నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అని పాడి కౌశిక్ రెడ్డి ఎక్స్ లో తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్నూరు

### కాపు సంఘ నాయకులు

**కరీంనగర్, మార్చి 26(నినాదం న్యూస్):** మున్నూరు కాపు సంఘం విద్యార్థి వసతి గృహం నిర్మాణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని వినతి.కరీంనగర్:రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో కలిశారు.ఈ సందర్భంగా మున్నూరు కాపుల సమస్యల పరిష్కారం కోసం,కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ట్రస్టు భవన నిర్మాణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్,టిపిసిసి జనరల్ సెక్రెటరీ సత్తు మల్లేష్ పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి దరఖాస్తు అందజేసినట్లు చెప్పారు.సమస్యలు విన్న సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.ప్రత్యేక నిధులు మంజూరు చేసి మున్నూరు కాపు సంఘం వసతి గృహాల భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ పటేల్,మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం ఈసీ మెంబర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కోఆర్డినేటర్ వాసాల రాజు పటేల్, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం జాయింట్ సెక్రెటరీ వాసాల వెంకటేశ్వర్లు పటేల్, హాఫీజ్పేట్ మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు మంగళారపు తిరుపతి పటేల్, ప్రధాన కార్యదర్శి వాసాల శ్రీనివాస్ పటేల్, శ్రీకృష్ణనగర్ మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి వాసాల తిరుపతి పటేల్, శ్రీమూర్తి శ్రీనివాస్ పటేల్, కరీంనగర్ మున్నూరు కాపు సంఘం ట్రస్ట్ బోర్డు మెంబర్లు బొమ్మ పవన్ కుమార్పటేల్, వాసాల హరీష్ పటేల్, మడం శివకాంత్ పటేల్, కర్ర రాజశేఖర్ పటేల్,చింతల కిషన్పటేల్,మహిపాల్ పటేల్, కోల అన్నారెడ్డిపటేల్,కుల సోదరులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మురళీ నాయక్



కేసముద్రం, మార్చి 26( నినాదం న్యూస్) : కేసముద్రం మండల కేంద్రంలోని బ్రహ్మ గారి తండలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ అయ్యూబ్ ఖాన్ బావ అయిన ఎండీ అజమ్ ఖన్ ఇటీవల మృతి చెందాడు. అదేవిధంగా ఇంటికన్నే గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి సీనియర్ కార్యకర్త ఆమరాజు చంద్రయ్య పక్షవాతంతో కొన్ని రోజుల కిందట మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వారి యొక్క పిల్లలను రెసిడెన్షియల్ కాలేజీలలో సీటు వచ్చే విధంగా చూస్తానని పిల్లలు బాగా చదువుకుని వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా బాగా చదవాలని సూచించారు. వారి యొక్క కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని అలాగే వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేసముద్రం మండల నాయకులు జిల్లా నాయకులు, యూత్ నాయకులు, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు. అదేవిదంగా కేసముద్రం మండల కేంద్రంలోని బిచ్య నాయక్ తండా లో జరుగుతున్నటు దుర్గామ్మ ఉత్సవాల్లో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు. దుర్గామ్మ ఉత్సవాల్లో కేసముద్రం మండల కేంద్రానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి,జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, యువ నాయకులు తరాల వీరేష్ యాదవ్, సీనియర్ నాయకులు బండారి వెంకన్న, అయూబ్ ఖాన్ మండల యూత్ నాయకులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ దరఖాస్తు ఫీజు తగ్గించాలి

### బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్



భీమదేవరపల్లి మార్చి 26 (నినాదం న్యూస్) : నిరుద్యోగుల నుంచి రూపాయి ఫీజు తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచి అధికారంలోకి వచ్చాక ఫీజుల పేరుతో వారి నడ్డి విరుస్తూ టెట్ ఫీజు పెంచడం దారుణమని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా తాత్సారం చేసింది. ఎలక్షన్లకు ముందు గత ప్రభుత్వం నోటిఫికేషన్ వేసిన ముందుకు రాలేదు. ప్రజా ప్రభుత్వం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ ఖాళీలను పెంచి డీఎస్సీ ని వేసింది. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ పోటీపడేలా టెట్ నోటిఫికేషన్ కూడా వేయడం పట్ల నిరుద్యోగులులో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ టెట్ దరఖాస్తు ఫీజు రూ .1000 ఉండడంతో నిరుద్యోగులపై మరింత ఆర్థిక భారం పడుతుందని, టెట్, డిఎస్సీ దరఖాస్తు ఫీజులను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీని నిలబెట్టుకొని తక్షణమే రూపాయి ఫీజు లేకుండా దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బీసీలకు అవకాశం ఇవ్వాలి



చౌటుప్పల్ మార్చి 26(నినాదం న్యూస్) : రానున్న పార్లమెంటు ఎలక్షన్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు బీసీలకు అవకాశం ఇచ్చినందున బీసీ జనాభా అత్యధికంగా కలిగిన భువనగిరి ప్రాంతంలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బిసి వర్గానికి చెందిన యువ నాయకుడు పలు సామాజిక సేవా కార్యక్రమాలతో భువనగిరి పార్లమెంటు పరిధిలో ప్రజలందరి మద్దతుతో పాటు ముఖ్యంగా ఎఐసిసి పెద్దలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాతలు కోమటిరెడ్డి సోదరుల ఆశీస్సులు కలిగిన చల్లా తేజ కి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించినట్లయితే భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశం ఉందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలతోపాటు భువనగిరి ప్రాంత ఓటర్లు కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకుంటున్నారు చల్ల తేజ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికైనట్లయితే తాను ప్రజలకు చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకపోయే అవకాశం ఉందని పేదలకు మరింతగా న్యాయం జరిగే అవకాశం ఉందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య!



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం పూనాగుడ గ్రామపంచాయతీ పరిధిలోని సోనాపూర్ కు చెందిన యువకుడు సోమవారం రోజు మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు, కుటుంబ సభ్యులు వాంకిడి ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసంఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆ యువకుడు మృతి చెందాడు.మద్యానికి బానిస ఐన మాడవి సురేష్ (18) ప్రతి రోజు మద్యం తాగడానికి తల్లి మాడవి పార్వతి బాయి ని వేధించేవాడు, గొడవ పడుతుండే వాడు, సోమవారం హెూలీ పండుగ రోజున మద్యం తాగి హెూలీ ఆడడానికి ఉదయం బయటికి వెళ్ళాడు. తిరిగి మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటికి వచ్చి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని తల్లిని వేధించాడు.తల్లితో గొడవపడ్డాడు. మడావి సురేష్ తండ్రి రెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు, ఆసరా అవుతాడు అనుకున్న కొడుకు మద్యం కోసం తల్లిని వేధించడంతో, తల్లి కొడుకును తీవ్రంగా మందలించింది.డబ్బులు వృధా చేస్తూ జులయిగా తిరుగుతున్న మడవి సురేష్ పై ఆగ్రహం వ్యక్తం చేయగా, కోపంతో బయటికి పోయిన సురేష్ గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. పురుగుమందు తాగి వచ్చినట్లు కుటుంబ సభ్యులకు తొలిపాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన వాంకిడి ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తల్లి మడావి పార్వతి బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాంకిడి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మున్సిపల్ పన్నుల బకాయిలు వసూలు...



మంచిర్యాల ప్రతినిధి మార్చి 26 (నినాదం న్యూస్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులలో మున్సిపల్ సిబ్బంది మంగళవారం ఆస్తిపన్నుల బకాయలు వసూలు చేపట్టారు. పట్టణంలోని కాల్ టెక్స్ ప్రాంతంలో ఆస్తిపన్నుల బకాయిలపై సిబ్బంది వసూలు కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం ఆస్తిపన్నుపై ఉన్న 90శాతం వడ్డి మాఫీ ప్రకటించింది.దీంతో అస్తిపన్ను బకాయిలు ఉన్న ఇంటి యజమానులు,అదేవిధంగా కమర్షియల్ దుకాణదారులు వెంటనే ఆస్తిపన్ను చెల్లించి ప్రభుత్వం ప్రకటించిన 90శాతం వడ్డీ రుణమాఫీని వినియోగించుకోవాలని మున్సిపల్ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,బిల్ కలెక్టర్ లు రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



అల్వాల్, మార్చి26( నినాదం న్యూస్) అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని అతి పురాతన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ మంగళవారం దేవస్థాన హుండీలు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి. మధుబాబు పర్యవేక్షణ లో విప్పి లెక్కించగా 50 రోజులకు గాను రూ. 1,64,523/- ల ఆదాయం రావడం జరిగిందని ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ సైంచర్, ఈ. ఓ. ఎం. వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో జే ఏ సి నాయకులు సురేందర్ రెడ్డి, స్దానిక భక్తులు బి వి రాంచందర్ రావు, శివరామ క్రిష్ణ, రామారావు, మూర్తి, వసంత, నిర్మల, కవిత, రోహిణి, లావణ్య, వినోద, సిబ్బంది నరసయ్య ,నరేష్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి పూజలు హాజరైన మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



మహేశ్వరం, మార్చి 26 (నినాదం న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మల్లాపూర్ ఎస్ పి ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు రెండవ రోజు సందర్భంగా శ్రీ వ్యాసా శ్రమ గురుపరంపర పూజ్యశ్రీ శ్రీశ్రీ పరిపూర్ణానందగిరి స్వాముల వారు సర్వసభా సంచాలకులుగా నిర్వహిస్తున్న ఈ సభలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, పరమ పూజశ్రీ శ్రీ శ్రీ అనంతానందగిరి మాతాజీ వారు, పరమ పూజశ్రీ శ్రీ శ్రీ చంద్రకాళి వరప్రసాద్ మాతాజీ వారు, పరమ పూజశ్రీ శ్రీ శ్రీ నిర్మాలనంద యోగ భారతి మాతాజీ వారు, పరమ పూజశ్రీ శ్రీ శ్రీ అసంగానందగిరి స్వాములవారు, పరమ పూజశ్రీ శ్రీ శ్రీ విద్యానంద భారతీ స్వాముల వారు, పరమ పూజశ్రీ శ్రీ శ్రీ బ్రహ్మానందగిరి స్వాముల వారు, సీనియర్ నాయకులు సామల రంగారెడ్డి, సరాబు లక్ష్మణ్ గుప్తా, నాలా శ్రీనివాస్ గుప్తా, మురళీధర్ గుప్తా, తోనుపునురి శ్రీనివాస్ గుప్తా, అద్దం లక్ష్మయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## చీపురుదుబ్బ ఫీడర్ పై కరెంటు సరఫరా నిలిపివేత

సిర్పూర్, మార్చి 26(నినాదం న్యూస్) : సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండలం చీపురుదుబ్బ ఫీడర్ మీద నేడు బుధవారం కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్కో కౌటాల ఏఈ రవీందర్ తెలిపారు. కౌటాల సబ్ స్టేషన్ పరిధిలోని చీపురుదుబ్బ ఫీడర్ మీద ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు 11 కేవీ విద్యుత్ లైన్ మరమత్తుల కారణంగా గురుడు పేట,కన్నెపల్లి, బోధన్ పల్లి, కన్కి, యాపలగుడ గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

**నిరుద్యోగుల పై ఆర్థిక భారం మోపడం సరికాదు**

**ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చైతన్య యాదవ్, గ్యార నరేష్**



మహేశ్వరం, మార్చి 26 (నినాదం న్యూస్) :
టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందని, గతంలో ఒక పేపర్ రాస్తే 200 , 2 పేపర్లు రాస్తే 300 ఫీజు ఉండేది కానీ ఇప్పుడు ఒక పేపర్ కి 1000 రూపాయలు రెండు పేపర్లు రాస్తే 2000 రూపాయల ఫీజు పెట్టడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షలు ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు కానీ ఎన్నికల హామీకి విరుద్ధంగా అధిక ఫీజు పెట్టారని, లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నారని ఇప్పటికే బిఆర్ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి ,కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థికభారంతో ఉన్నారని, రేపటి నుంచి టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పాత ఫీజునే తీసుకోవాలని, అదే విధంగా పరీక్ష సెంటర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని, దీని వల్ల నిరుద్యోగుల పై ప్రయాణ భారం తగ్గనుందని , కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు అండగా ఉండాలని,ప్రభుత్వం, అధికారులు పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని చైతన్య యాదవ్, గ్యార నరేష్ డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి!



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( నినాదం న్యూస్) :
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం జామల్దరి గ్రామానికి చెందిన పుర్క విశ్వనాథ్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం రోజున జాముల్దరి నుండి లింగాపూర్ కు వెళ్లి నిత్యవసర వస్తువులు తీసుకొని వస్తుండగా మార్గమధ్యలో ఉన్నటువంటి కల్వర్టు ను ఢీకొని పడిపోయాడు.తీవ్ర గాయాలు కావడం తో స్పృహ కోల్పోయినాడు.ప్రమాదాన్ని గమనించిన స్థానిక వ్యక్తులు వెంటనే జైనూర్ ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. మోటార్ సైకిల్ ను అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి కల్వర్ట్ గుద్దుకున్నట్లు, ప్రమాదంలో స్పృహ తప్పి పడిపోవడంతో స్థానికులు గమనించి అతన్నిఆస్పత్రి తీసుకుని వెళ్లారు. బలమైన గాయాలు కావడంతో మార్గమధ్యంలో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తాజ్ బాబా సేవ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంచినీరు పంపిణీ..

మంచిర్యాల ప్రతినిధి మార్చి 26(నినాదం న్యూస్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 10తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు దాహాన్ని తీర్చేందుకు తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో పుత్తూరి శివ సహకారంతో మంచినీళ్లు నిమ్మరసం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పుత్తూరి శివ మాట్లాడుతు10తరగతి విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలు కష్టంతో కాకుండా ఇష్టపడి రాయాలని,ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్,శీనులాల్ తదితరులు పాల్గొన్నారు

# లైసెన్సు కలిగిన తుపాకులు సరెండర్ చేయాలి

**పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్...**



మంచిర్యాల ప్రతినిధి మార్చి 26 (నినాదం న్యూస్) : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని లైసెన్సు కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాలు జారీచేశారు. పార్లమెంట్ ఎన్నికకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో పోలీసుశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టిందని,ఆయుధాల చట్టం1959 సెక్షన్ 21ప్రకారం కమిషనరేట్ పరిధిలో నివసిస్తు,లైసెన్సు తుపాకులు కలిగి ఉన్నవారంతా సమీపంలోని పోలీసుస్టేషన్ లలో డిపాజిట్ చేయాలని సూచించారు.ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సందర్భంగా ముందస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలని,అలా చేయని వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి జూన్ 7న తీసుకోవచ్చని సూచించారు.ఈ విషయంలో జాతీయ బ్యాంకులు,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది,గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు ఉంటుందని సిపి తెలిపారు.

# కంప్యూటర్ ఆపరేటర్ నియామకంలో అవకతవకలు

**స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వకుండా నియామకం**




భీమదేవరపల్లి మార్చి 26 (నినాదం న్యూస్) స్థానికులను కాదని మండలంతో సంబంధం లేని వ్యక్తిని ఒక గ్రామ పంచాయతీ తీర్మానం చేసి కంప్యూటర్ ఆపరేటర్గా నియమించిన విషయం ఆలస్యంగా వెలుగచూసింది. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీలో గత మూడు సంవత్సరాల క్రితం ఈ పంచాయతీ ఆపరేటర్ ను నియమించడం కొరకు గ్రామపంచాయతీ స్థానిక అర్హత కలిగిన యువకులకు ఏ రకంగా సమాచారం ఇవ్వకుండా కనీసం అర్హులు ఉన్నారో లేరో తెలుసుకోకుండా విషయం బయటకు రాకుండా గ్రామం తోనే కాదు మండలం తోని కూడా సంబంధం లేని వ్యక్తిని క్లస్టర్ పంచాయతీ ఆపరేటర్ గా నియామకం చేయడం గ్రామంలో మండలంలో అందరికీ విస్మయం కలిగించింది. అప్పటి పాలకవర్గంలోని వారిని వివరణ కోరగా అప్పుడు ఉన్న మండల అధికారి ఇతని నియమిస్తామని తెలపడంతో ప్రభుత్వ వారిని నియమిస్తుందని అనుకుని తీర్మానం చేశారని సమాచారం.

**పాలకవర్గం తీర్మానం మేరకు నియామకం**
**వీరేశం, ఎంపీడీవో భీమదేవరపల్లి**

గ్రామపంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేసేందుకు ఆ క్లస్టర్ కు సంబంధించిన స్థానికత ఆధారంగా నియమించడం జరుగుతుంది. స్థానికులు ముందుకు రానియెడల పాలకవర్గం సభ్యుల తీర్మానం మేరకు కంప్యూటర్ ఆపరేటర్ నియామకం చేపడతాం. భీమదేవరపల్లి మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న స్థానికేతరుల వివరాలు పరిశీలిస్తాము.

# శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 26 (నినాదం న్యూస్) : మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి హుండీలా లెక్కింపు కార్యక్రమం కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ పర్యవేక్ష కులు టి సాయిబాబా పర్యవేక్షణలో హుండీలు ఉదయం నుండి లెక్కించగా 76 రోజులకు గాను 22,78,554 రూపాయల ఆదాయం వచ్చిందని ఈవో ఎస్ మహేష్ అన్నారు

**- 25 హుండీలు 100 మంది సభ్యులు**

స్వామి వారి అనుబంధ దేవాలయములతో కలుపుకొని మొత్తం 25 హుండీలను కామారెడ్డి నుండి శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి 75 మంది సభ్యులు రాగినేడు నుండి శ్రీ ముక్తీశ్వర సేవ సమితి 13 మంది సభ్యులు మరియు దేవస్థాన సిబ్బంది కలిసి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనగా వీరితోపాటు సూపరింటెడెంట్ బుర్రి శ్రీనివాస్ యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్ ప్రసాద్ అర్చకులు ఉన్నారు.

# త్రినిటీ హైస్కూల్లో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం




చౌటుప్పల్ మార్చి 26(నినాదం న్యూస్ )జల సేకరణ వారోత్సవాల సందర్భంగా త్రినీటి విద్యార్థిని విద్యార్థులు హైదరాబాద్ మహానగర నీటిపారుదల, సివేజ్ బోర్డ్ సంస్థ నిర్మించి నిర్వహిస్తున్న వాటర్ హార్వెస్టింగ్ టీం పార్కు జూబ్లీహిల్స్ 51 రోడ్డు నెంబర్ 51 లోగల ఈ పార్కు దేశము నందు రెండవది తెలంగాణ రాష్ట్రమునందు మొట్టమొదటి ఈ పార్కు నందు 40 రకాలుగా వాన నీటిని ఒడిసిపట్టే అక్కడనే భూమిలోకి ఇంకే విధంగా భూమి యొక్క లభ్యతను నీటి లభ్యతను పెంచే విధంగా ఉన్న ఈ 40 రకాల ఇనుగుడు పద్ధతులను రాష్ట్ర ఇనుగుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ జాల వనరుల జనరల్ మేనేజర్ అవసరాన్ని 40 రకాలుగా ఏ విధంగా చేయవచ్చు సవివరంగా డాక్యుమెంటరీ ద్వారా వివరించారు. ప్రతి విద్యార్థిని విద్యార్థి వర్షపు నీటి సేకరణను విధిగా తమ తమ ఇంటిలో గ్రామాలలో నిర్వర్తించవలెనని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి,త్రినీటి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల,త్రినిటి విద్య సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# తనిఖీలు ముమ్మరం..

కోదాడ,మార్చి 26(నినాదం న్యూస్): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కోదాడ పట్టణ సిఐ టి.రాము ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నిబంధనల పరిమితికి మించి నగదును ఇతర విలువైన వస్తువులను రవాణా చేస్తే చట్టపరంగా స్వాధీనం చేసుకుంటామన్నారు. జిల్లా సరిహద్దులో రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసు నిఘా నిరంతరం ఉంటుందన్నారు. చట్టపరంగా అనుమతి లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, ఏ ఎస్ ఐ పులి వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమీకృత కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి...

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన.



నల్గొండ బ్యూరో, మార్చి 26(నినాదం న్యూస్) లోక సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కంట్రోల్ రూమ్ ఇన్చార్జి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె సమీకృత కంట్రోల్ రూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాల తనిఖీలను సీసీటీవీ వీడియో ల ద్వారా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి వచ్చే ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి బృందాలకు వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని అదేవిధంగా జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్డిఏ నాగిరెడ్డి ,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి...



## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 26( నినాదం న్యూస్) : వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ విధులు కేటాయింపునకు సిబ్బంది మొదటి దశ ర్యాన్డమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లో భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ విధులు నిర్వహణకు సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వరంగల్ ఎస్సి నియోజకవర్గం, భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని 275 పోలింగ్ కేంద్రాలు, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి 130 పోలింగ్ కేంద్రాలు, ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ర్యాన్డమైజేషన్ మొదటి దశ పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి రెవెన్యూ జిల్లా పరిధిలోని మొత్తం 410 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్, సహాయక ప్రిసిడింగ్ అధికారులు, ఓపిఓలు కేటాయింపునకు మొదటి విడత ర్యాన్డమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం సిబ్బందిని అదనపు కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 490 మంది ప్రిసైడింగ్ అధికారులు, 624 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1064 మంది ఓపిఓలు కేటాయింపును ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్.ఐ.సి ఆన్లైన్ సాఫ్ట్ వేర్ లో పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, మత్స్యశాఖ అధికారి అవినాష్, ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న మధ్యాహ్నం 3 నుండి 6గంటల వరకు విద్యుత్ సరఫరాకు బ్రేక్

### ఎడిఇ రవికుమార్



మిర్యాలగూడ, మార్చి 26:-(నినాదం న్యూస్) : ఈ నెల 27న పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని మిర్యాలగూడ సబ్ డివిజన్ ఏడిఈ కోడి రెక్క రవికుమార్,ఎఈలు వన్, టౌన్ టు టౌన్ వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఈ నెల 27 బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మిర్యాలగూడ టౌన్ -2 పరిధిలోని 11 కెవి హనుమాన్ పేట ఫీడరులో గల చెట్లు తొలగించుటకు ఎల్సి తీసుకుని దీనివల్ల హనుమాన్ పేట, రెడ్డి కాలనీ, నాగార్జుననగర్, ముత్తిరెడ్డికుంట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని. అలాగే ఒన్ టౌన్ పరిధిలో 11 కెవి గాంధీనగర్, 11 కెవి ఈదులగూడెం ఫీడర్లలో గల చెట్లు తొలగించుటకు ఉదయము 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. దీనివల్ల షాబునగర్, గాంధీనగర్, హౌసింగ్ బోర్డు, ఈదులగూడెం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ప్రజలను కోరారు.

## రైతు నేస్తం ద్వారా రైతులకు అవగాహన..



కాటారం మార్చి 26 నినాదం న్యూస్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సమగ్ర వ్యవసాయ విధానం, ఆధునిక సాంకేతిక పద్ధతుల వినియోగంలో భాగంగా డ్రోన్ లను వినియోగించడం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి.....

### బెల్లంపల్లి ఏసిపి రవికుమార్....



మంచిర్యాల ప్రతినిధి మార్చి 26 (నినాదం న్యూస్)

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఓటరు స్వేచ్ఛాయితంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని,అదేవిధంగా శాంతియుత వాతావరణాల్లో పార్లమెంటు ఎన్నికల్లో జరిగేలా ప్రజలందరు సహకరించాలని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు,మంచిర్యాల జిల్లా డిసిపి అశోక్ ఆదేశాల మేరకు,బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ లు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవరం రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ప్రజలందరు తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా రామకృష్ణాపూర్ పట్టణంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎసిపి మాట్లాడుతు ప్రజలందరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీసు నియమ నిబంధనలు, సూచనలు పాటిస్తు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు,తమ ఓటు హక్కును వినియోగించుకుని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సై లు రాజశేఖర్, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్100 మంది కేంద్ర బలగాలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.